సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్య శారద

నిర్వహణ పకడ్బందీగా ఉండాలి

- ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి
- కలెక్టర్ సత్య శారద

ఖిలావరంగల్, అక్టోబర్ 23: కొనుగోలు కేంద్రాల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. డీసీసీబీ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా సహకార శాఖ అధికారి నీరజ ఆధ్వర్యంలో కొనుగోలు సెంటర్ల ఇన్‌చార్జీలకు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. రైతులు నష్టపోకుండా గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈసారి సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం రూ. 500 బోనస్ చెల్లిస్తుందన్నారు. దళారుల వద్దకు వెళ్లకుండా రైతులు నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకం ధాన్యాన్ని వేర్వేరుగా కొంటున్నట్లు చెప్పారు. 17 శాతంలోపు తేమ ఉండాలని, అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, తూకం, తేమ శాతం చూసే యంత్రాలను అందుబాటులో ఉంచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీఏవో అనురాధ, సీఎస్‌వో సంధ్యారాణి, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.

మోహన్‌రావు సేవలు అభినందనీయం

మాజీ ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట, అక్టోబర్ 23: దొడ్డ మోహన్‌రావు సేవలు చరిత్రలో నిలిచిపోతాయని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి స్థలాన్ని విరాళంగా అందించిన దొడ్డ మోహన్‌రావును బుధవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, జడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న దంపతులు హైదరాబాద్‌లో కలిసి ఆస్పత్రి చిత్రపటాన్ని బహూకరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మోహన్‌రావు మాట్లాడుతూ నర్సంపేట చుట్టుపక్కల ప్రాంతాల వారికి కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలని పెద్ది సంకల్పించారని, తనవంతు సహకారంగా మెడికల్ కళాశాల, ఆస్పత్రికి స్థలాన్ని అందించినట్లు చెప్పారు. నర్సంపేట వంటి మారుమూల ప్రాంతంలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. పెద్ది మాట్లాడుతూ దొడ్డ మోహన్‌రావు గొప్ప మనసుతో స్థలం ఇవ్వడం వల్లే ఈ రోజు కళాశాల, వైద్యశాల ఏర్పాటు సాధ్యమైందన్నారు.

మోహన్‌రావుకు చిత్రపటాన్ని బహూకరిస్తున్న పెద్ది దంపతులు

ప్రజావాణి ఫిర్యాదుపై విచారణ

పర్వతగిరి, అక్టోబర్ 23: కల్లెడలో కెనాల్ కాల్వను ఆక్రమించి ప్లాట్లు చేసినట్లు ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుపై బుధవారం డీఎల్పీవో వేదవతి విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా లేఅవుట్ అనుమతులను పరిశీలించారు. పలు విషయాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. కెనాల్ కాల్వపై ఇరిగేషన్ అధికారులతో నివేదిక తెప్పించుకుని డీపీవో, కలెక్టర్‌కు రిపోర్టు చేస్తామని తెలిపారు. విచారణలో ఎంపీవో పాక శ్రీనివాస్, కల్లెడ కార్యదర్శి మాధవుడు, గ్రామస్తులు పాల్గొన్నారు. కాగా, కల్లెడలో కెనాల్ కాల్వ వల్ల తమ గ్రామానికి ఎలాంటి సమస్య లేదని స్థానికులు సంపెల్లి పరమేశ్వర్‌రావు, దుర్గేశ్, దాసరి లచ్చయ్య, దొమ్మటి కొమురయ్య డీఎల్పీవోకు వినతిపత్రం అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-326503

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

వివాహితతో కానిస్టేబుల్ పరార్

ఖిలావరంగల్, అక్టోబర్ 23: వివాహితతో కానిస్టేబుల్ పరారైన ఘటన రంగశాయిపేట ఆదర్శనగర్‌లో బుధవారం ఆలస్యంగా వెలుగుచూసింది. మిల్స్‌కాలనీ సీఐ వెంకటరత్నం కథనం ప్రకారం.. ఆదర్శనగర్‌కాలనీలో వడ్లకొండ స్రవంతి, రాందయాకర్ దంపతులు ఇద్దరు కుమార్తెలతో కలిసి నివాసముంటున్నారు. స్రవంతి తన దగ్గరి బంధువైన మామునూరు స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ ఆగపాటి రమేశ్‌తో చనువుగా ఉంటున్నది. ఈ విషయమై పలుమార్లు స్రవంతిని భర్త రాందయాకర్ మందలించాడు. ఈ నెల 21న తెల్లవారుజామున రాందయాకర్ హైదరాబాద్ నుంచి ఇంటికి వచ్చేసరికి రూ. 3 లక్షల నగదు, 10 తులాల బంగారు ఆభరణాలతో స్రవంతి, రమేశ్ పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

సట్టా నిర్వాహకులపై కేసు

ఖిలావరంగల్, అక్టోబర్ 23: సట్టా, మట్కా నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ బుధవారం తెలిపారు. శాంతినగర్‌లో మట్కా, సట్టా నిర్వహిస్తున్న ఏజెంట్ మార్త రాజయ్య ఇంటికి బుకింగ్ కోసం పడమరకోటకు చెందిన సరుగు విద్యాసాగర్, శంభునిపేటకు చెందిన ఎండీ గౌస్ వచ్చారు. విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించి కేసు నమోదు చేసి రూ. 5040 నగదు, మొబైల్, సట్టా చీటీలను స్వాధీనం చేసుకొని మిల్స్‌కాలనీ పోలీసుకు అప్పగించినట్లు ఏసీపీ వెల్లడించారు.

VAAGDEVI COLLEGE OF ENGINEERING
Autonomous, Accredited by NAAC with Grade "A"
Approved by AICTE, New Delhi & Affliated to JNTUH, Hyderabad
Khammam Road, Bollikunta, Warangal. (Telangana State)
M.TECH SPOT ADMISSION NOTIFICATION
SPECIALIZATIONS : STRUCTURAL ENGINEERING, THERMAL ENGINEERING, VLSI SYSTEM DESIGN, POWER ELECTRONICS, POWER SYSTEMS CONTROL AND AUTOMATION, CSE + AI, CYBER SECURITY
Applications are invited from the candidates, those who are not taken admission anywhere and qualified/not qualified in **TG PGECET-2024** for the left over seats for the Adademic Year 2024-25 on **30th October 2024** at **11:30 am** at our College campus.
Eligible candidates should attend with all original certificates and prescribed fee. The seats of those students, who have taken admission and not reported will stand cancelled. Such seats will be filled in the institutional Spot Admissions. Admissions will be made as per the guidelines given by the Convener, **TGPGECET-2024.**
Date: 24-10-2024 Sd/- **Secretary & Correspondent**
Contact No. 8886536969 www.vaagdevi.edu.in

విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటమా?

- ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి
- విద్యారంగ సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విఫలం
- నిధులు విడుదల చేయకుంటే సచివాలయాన్ని ముట్టడిస్తాం
- ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు స్టాలిన్
- కలెక్టరేట్ ఎదుట విద్యార్థి నాయకుల ధర్నా

ఖిలావరంగల్: కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు

నెక్కొండ: తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఖిలావరంగల్, అక్టోబర్ 23: పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటం ఆడుతోందని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్.స్టాలిన్ ధ్వజమెత్తారు. వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ వరంగల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట బుధవారం విద్యార్థి నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ రాష్ట్రంలో రూ. 7,650 కోట్ల రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా 13 లక్షల మంది విద్యార్థులు అనేక ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్, ఫార్మసీ ఇతర వృత్తి విద్యా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు వివిధ రకాల ఎంట్రన్స్‌లో మంచి ర్యాంకులు సాధించినప్పటికీ ప్రైవేటు కళాశాలల్లో ఫీజు చెల్లించకపోవడంతో సర్టిఫికెట్లు పొందలేకపోతున్నారని, తద్వారా ఉన్నత చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నిధులు విడుదల చేస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పిందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని విమర్శించారు. విద్యాశాఖను తనవద్దే ఉంచుకొని రూపాయి కూడా ఖర్చు పెట్టకపోగా.. పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలని, లేకుంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సచివాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దిడ్డి పార్థసారథి, ల్యాదల్లా శరత్, నాయకులు అభిరాం, రాకేశ్, శ్రీధర్, శివకుమార్, సంతోష్, రాజు, ఖలీల్, ప్రభాస్, సోను పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా

నెక్కొండ: స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నెక్కొండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బానోత్ వినోద్ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చుక్క ప్రశాంత్, యార ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న రూ. 8,125 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలను సర్కారే అమలు చేయడం లేదని విమర్శించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అందించారు. నాయకులు ప్రవీణ్, సిద్దూ, బన్నీ, విజేందర్, రాకేశ్, రవి, కావ్య, స్రవంతి, దీప్తి, మనీషా, మేఘన, బిందు, అనుప్రియ పాల్గొన్నారు.

వృద్ధురాలిని మోసం చేసిన వ్యక్తిపై కేసు

నమస్తే తెంగాణ కథనానికి స్పందన

నల్లబెల్లి, అక్టోబర్ 23: వృద్ధురాలిని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై లక్ష్మారెడ్డి తెలిపారు. గుండ్లపహాడ్‌కు చెందిన బ్యాంకు మిత్ర నిర్వాహకురాలు అదే గ్రామానికి చెందిన వృద్ధురాలు గోనె ధనమ్మతో వేలిముద్రలు తీసుకుని రూ. 70 వేలు డ్రా చేసుకున్న ఘటనపై ఈ నెల 21న 'వేలిముద్రలతో వృద్ధురాలి డబ్బులు డ్రా' శీర్షికతో నమస్తే తెలంగాణలో కథనం ప్రచురితమైంది. స్పందించిన సీఐ సాయిరమణ విచారణకు ఆదేశించారు. ఈ మేరకు బ్యాంకు మిత్రపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు. నర్సంపేట యూనియన్ బ్యాంకు మేనేజర్ వినోద్‌కుమార్‌ను వివరణ కోరగా.. విచారణ చేపట్టి బ్యాంకు మిత్రను తొలగిస్తామన్నారు.

మిర్చియార్డును సందర్శించిన కార్యదర్శి

మిర్చి యార్డును పరిశీలిస్తున్న కార్యదర్శి నిర్మల

కాశీబుగ్గ, అక్టోబర్ 23: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మిర్చియార్డును కార్యదర్శి పోలెపాక నిర్మల బుధవార సందర్శించారు. యార్డులోని మిర్చి నాణ్యత, ధరలను అడిగి తెలుసుకున్నారు. అలాగే, రైతుల నుంచి మిర్చి తీసుకుంటున్న మహిళా కూలీలు, హమాలీల చిన్నసంచులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శాంపిల్స్, ధర్మం పేరుతో ఎవరూ రైతుల నుంచి తీసుకోవద్దని హెచ్చరించారు. సీఐ అల్లె రాఘవేందర్, ఎస్సై పోగుల శ్రీకాంత్ యార్డుకు చేరుకొని మహిళా కూలీలకు సూచనలు చేశారు. స్వాధీనం చేసుకున్న మిర్చికి గురువారం కాంటా నిర్వహించి, వచ్చే డబ్బులను మార్కెట్ కమిటీ ఆదాయంలో జమ చేస్తామని అధికారులు తెలిపారు.

ప్రొఫెసర్ జనార్దన్‌రావుకు నివాళి

జనార్దన్‌రావు (ఫైల్)

పోచమ్మమైదాన్, అక్టోబర్ 23: కవి, రచయిత, సాహితీవేత్త, ప్రొఫెసర్ తంగెడ జనార్దన్‌రావు సోమవారం మృతి చెందగా, కాళోజీ ఫౌండేషన్, మిత్రమండలి సభ్యులు బుధవారం నివాళులర్పించారు. ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగిళ్ల రామశాస్త్రి, వీఆర్ విద్యార్థి మాట్లాడుతూ కాళోజీ సోదరులు స్థాపించిన మిత్రమండలి సమావేశాలకు జనార్దన్‌రావు క్రమం తప్పకుండా హాజరవుతూ అనేక కవితలు వినిపించారన్నారు. సమాజం, సాహిత్యంపై మక్కువ చూపిస్తూ నూతన సమాజ నిర్మాణానికి తనవంతు కృషి చేశారని గుర్తుచేసుకున్నారు. జనార్దన్‌రావు మృతి సాహితీలోకానికి తీరనిలోటన్నారు. కార్యక్రమంలో అంపశయ్య నవీన్, పొట్లపల్లి శ్రీనివాసరావు, పందిళ్ల అశోక్‌కుమార్, సిరాజుద్దీన్, డాక్టర్ ఆగపాటి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

కెపాసిటర్లపై రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

కెపాసిటర్లతో మెరుగైన విద్యుత్ సరఫరా

వర్ధన్నపేట, అక్టోబర్ 23: మెరుగైన విద్యుత్ సరఫరాతోపాటు అంతరాయం లేకుండా ఉండేందుకు రైతులు విధిగా మోటర్ల వద్ద కెపాసిటర్లు అమర్చుకోవాలని డీఈటీ ఏ ఆనందం సూచించారు. కట్రియాలలో బుధవారం పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. విద్యుత్ సరఫరాలో లోపాలు ఉంటే రైతులు వెంటనే సిబ్బందికి తెలియజేస్తే పరిష్కరిస్తారన్నారు. పంట పొలాల్లో ఎక్కడైనా లూజు లైన్లు ఉంటే సిబ్బంది గుర్తించి సరిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఈ నటరాజ్, ఏఈ తరుణ్, ఎల్ఎం రమణా రెడ్డి, ఎల్ఎండీ లక్ష్మణ్ పాల్గొన్నారు.

భువన్ యాప్‌లో అసెస్‌మెంట్లు నమోదు చేయాలి

వరంగల్, అక్టోబర్ 23: గ్రేటర్‌లోని ప్రతి అసెస్‌మెంట్‌ను భువన్ యాప్‌లో పక్కాగా నమోదు చేయాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. బుధవారం కార్పొరేషన్‌లో డిప్యూటీ కమిషనర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రతి రోజు 150 దరఖాస్తులను భువన్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. 40 వేల అసెస్‌మెంట్లు లక్ష్యంగా ఉన్నాయన్నారు. ఎల్ఆర్ఎస్ ధదఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలన్నారు. టీపీఎస్‌లు, వార్డు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, ఐటీ మేనేజర్ రమేశ్ పాల్గొన్నారు.

పైవేటు పాఠశాలల పరిశీలన

పర్వతగిరి, అక్టోబర్ 23: పర్వతగిరి జడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ పరిధిలోని కల్లెడ ఆర్డీఎఫ్, లయోలా పాఠశాలలను బుధవారం హెచ్ఎం పాక రమేశ్‌బాబు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రథమ-సంగ్రహణాత్మక మూల్యాంకన పరీక్షలు నిర్వహిస్తున్న తీరును తెలుసుకున్నారు. ప్రైవేటు పాఠశాలలు విద్యాశాఖ ఆదేశాలను అనుసరించి సమయపాలన, పరీక్షల నియమాలు పాటించాలని సూచించారు. ఆయన వెంట సీఆర్పీ ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

వైకుంఠధామం వద్ద శివుడి విగ్రహం ఏర్పాటు

చెన్నారావుపేట, అక్టోబర్ 23: మండలకేంద్రంలోని వైకుంఠధామం వద్ద ఏర్పాటు చేసిన శివుడు, కాటికాపరి విగ్రహాలను బుధవారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన కుసుమ నరేందర్ తన తల్లిదండ్రులైన కుసుమ రాములు-మల్లికాంబ జ్ఞాపకారం మహాశివుడు, సత్యహరిశ్చంద్ర విగ్రహాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, కృష్ణచైతన్యరెడ్డి, సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ గోపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, ఈగ సత్యనారాయణ, జడ్పీ మాజీ కో ఆప్షన్ సభ్యులు రఫీ, కోరె కుమారస్వామి, ములుక సాంబయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

గీసుగొండ: కేక్ కట్ చేస్తున్న మంత్రి

గీసుగొండ/కాశీబుగ/గిర్మాజీపేట/వరంగల్‌చౌరస్తా/ఖిలావరంగల్/సంగెం, అక్టోబర్ 23: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మంత్రి కొండా సురేఖ అన్నారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు పుట్టిన రోజు సందర్భంగా బుధవారం గీసుగొండ మండలంలోని వంచనగిరి కోటగండి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నందనాయక్ తండాలో పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్‌ను ఆమె కట్ చేశారు. కాశీబుగ్గ చౌరస్తాలో కాంగ్రెస్ 19వ డివిజన్ అధ్యక్షుడు దాసరి రాజేశ్ ఆధ్వర్యంలో స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. వరంగల్ 28వ డివిజన్‌లోని ఆంధ్ర బాలికల పాఠశాల ఆవరణలో మడిపల్లి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం డ్రా తీసి నలుగురు విద్యార్థినులకు సైకిళ్లు అందజేశారు. 21, 22, 23 డివిజన్ల లోనూ మురళీధర్‌రావు జన్మదిన వేడుకలు నిర్వహించారు. గోవిందరాజస్వామి ఆలయ అనువంశీయ అర్చకుల ఆధ్వర్యంలో మహామృత్యుంజయ హోమం నిర్వహించారు. ఖిలావరంగల్ 34వ డివిజన్‌లో పగడాల సతీశ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. 37, 38వ డివిజన్ల కార్పొరేటర్లు వేల్పుగొండ సువర్ణ, బైరబోయిన ఉమ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. సంగెంలోని అంబేద్కర్ కూడలిలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. మంత్రి కొండా సురేఖ హంటర్‌రోడ్‌లోని అన్నపూర్ణ గార్డెన్స్‌లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అలాగే, పోచమ్మమైదాన్ సెంటర్‌లో ఎన్‌సీఆర్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు అబ్రహం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.

బ్యాంకు అధికారుల హస్తం ఉన్నట్లు అనుమానాలు

నల్లబెల్లి, అక్టోబర్ 23: ఆర్వోఎఫ్ఆర్ నకిలీ పట్టాలతో అనేక మంది రైతులు క్రాప్‌లోన్లు పొందిన ఘటనలో బ్యాంకు అధికారుల హస్తం ఉన్నట్లు సమాచారం. నర్సంపేట మండలం ముగ్దుంపురాన్ని కేంద్రంగా చేసుకుని అదే గ్రామానికి చెందిన చాందావత్ బద్రూ మరికొందరితో కలిసి ఆర్వోఎఫ్ఆర్ నకిలీ పట్టాలను తయారు చేసి ఎకరానికి రూ. 20 వేల నుంచి 30 వేలు తీసుకున్నట్లు తెలిసింది. అయితే, నర్సంపేట యూనియన్ బ్యాంకు అధికారులు రెవెన్యూ రికార్డులను పరిశీలించకుండానే నకిలీ పట్టాలు సమర్పించిన వారికి క్రాప్‌లోన్లు మంజూరు చేసినట్లు సమాచారం. ప్రధానంగా నల్లబెల్లి మండలం కొండాపూర్, ఆసరవెల్లి, లచ్చితండా, రామారావుతండా, ఖానాపురం మండలం అశోక్‌నగరం, ఇప్పల్‌తండా, దబ్బిడిపేట, ఏనుగల్‌తండా, లైన్‌తండాలోని రైతులు నకిలీ పట్టాలతో వ్యవసాయ లోన్లు తీసుకున్నట్లు గ్రామాల్లో బాహాటంగానే చర్చించుకుంటున్నారు. బద్రూను ఇప్పటికే ములుగు జిల్లా ఫారెస్ట్ అధికారులు అరెస్ట్ చేసి విచారిస్తుండగా, బ్యాంకు అధికారుల హస్తం ఉందని మండలంలోని రైతులు బుధవారం చర్చించుకోవడం కనిపించింది.

రక్తదానం ప్రాణదానంతో సమానం

పోలీసులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా

వరంగల్‌చౌరస్తా, అక్టోబర్ 23: రక్తదానం ప్రాణదానంతో సమానమని సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ సబ్ డివిజన్ ఏసీపీ నందిరాంనాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని బుధవారం ఆమె ఐఎంఏ హాల్‌లో ప్రారంభించారు. అనంతరం రక్తదానం చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించి సర్టిఫికెట్లు, పండ్లు అందజేశారు. కార్యక్రమంలో మట్టెవాడ సీఐ తుమ్మ గోపి, ఇంతేజార్‌గంజ్ సీఐ సుకుర్, మిల్స్‌కాలనీ సీఐ వెంకటరత్నం, ఎంజీఎం బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జి మేరీ పాల్గొన్నారు.

మార్కెట్‌లో నాణ్యత పేరుతో దోపిడీ

కాశీబుగ్గ, అక్టోబర్ 23: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో పత్తి రైతులను నాణ్యత పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్లే.. గీసుగొండ మండలం కొమ్మాల గ్రామానికి చెందిన జక్కుల రాజు 9 బస్తాల పత్తిని మార్కెట్‌కు తీసుకొచ్చాడు. కక్కెర్ల అడ్డిద్వారా మారుతి అయిల్ కంపెనీ ఖరీదు వ్యాపారి క్వింటాల్‌కు రూ. 6600లకు ధర నిర్ణయించారు. కాంటా నిర్వహించే క్రమంలో నాణ్యత సరిగా లేదనే సాకుతో రూ. 6300 నిర్ణయించాడు. తను అమ్మేందుకు నిరాకరించడంతో మరో వ్యాపారి క్వింటాల్‌కు రూ. 6500లకు కాంటా పెట్టినట్లు బాధిత రైతు తెలిపాడు. కొందరు వ్యాపారులు కావాలనే ధర తగ్గిస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన మార్కెట్ కమిటీ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు అభిప్రాయపడుతున్నారు.

కేంద్ర పథకాల అమలు తీరు పరిశీలన

షాపును పరిశీలిస్తున్న సభ్యులు

నెక్కొండ, అక్టోబర్ 23: కేంద్ర గ్రామీణాభివృద్ధి మానిటరింగ్, ఇవాల్యూషన్ టీం మండలంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాల తీరుతెన్నులను పరిశీలించింది. నెక్కొండ, గొల్లపల్లిలో బుధవారం ఉపాధిహామీ పనులు, మహిళా సంఘాల పనితీరును పరిశీలించారు. రెండు గ్రామాల్లోని జీపీల్లో మహిళా సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. సంఘాల నుంచి అప్పులు తీసుకొని ఎలా అభివృద్ధి చెందారు, వారి షాపుల పని తీరు ఎలా ఉందని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పింఛన్ పొందే వారితో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వానికి నివేదించనున్నట్లు సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు జయప్రకాశ్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, డీపీఎం భవాని, పరమాత్మ, ఎంపీవో సునీల్, మండల సమాఖ్య అధ్యక్షుడు మార్త లావణ్య, ఏపీఎం శ్రీనివాస్, సీసీలు, టీఏలు, కార్యదర్శులు, వీవోల ప్రతినిధులు, వీవోఏలు పాల్గొన్నారు.

పటాకుల షాపులకు దరఖాస్తు చేయాలి

నర్సంపేట, అక్టోబర్ 23: నర్సంపేట పట్టణంలో దీపావళి పర్వదినం సందర్భంగా పటాకుల షాపుల నిర్వహణకు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఈ జోనా సూచించారు. నర్సంపేటలోని అంగడి మైదానంలో ఈ నెల 25 వరకు దరఖాస్తులు అందించాలన్నారు. పన్నుల చెల్లింపు రసీదులు, ఆధార్, పాన్‌కార్డు జిరాక్స్, షాపు ట్రేడింగ్ లైసెన్స్, రెండు పాస్‌ఫొటోలు, మూడు నక్షకాపీలు జతపర్చాలని కోరారు. రేకుల షెడ్ కింద ఉన్న షాపులకు అనుమతిస్తామన్నారు.

కేటీఆర్‌తో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

కేటీఆర్‌కు మద్దతు తెలిపిన నన్నపునేని

గిర్మాజీపేట, అక్టోబర్ 23: మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వేసిన పరువునష్టం కేసులో కేటీఆర్‌కు మద్దతుగా నిలిచేందుకు బుధవారం మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తెలంగాణ భవన్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులతో కలిసి ఆయన నాంపెల్లి కోర్టు వరకు ముందుకు సాగారు. మంత